స్థానికులకు దక్కని 'రాజకీయం'

- నాలుగు దశాబ్దాలుగా స్థానికేతరులకే అవకాశం
- చైర్మన్ పదవులతోనే సరిపెట్టుకుంటున్న కొత్తగూడెం పట్టణం



కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం నియోజకవర్గంగా ఏర్పడిన నాటి నుంచి స్థానికేతరులు, పక్క మండలాల వారే అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచారు తప్ప, పట్టణంలోని స్థానికులకు అవకాశం రాలేదు. 1978లో కొత్తగూడెం నియోజకవర్గం ఏర్పడి అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. అంతకు ముందుకు పాల్వంచ నియోజకవర్గంగా ఉండి ఎన్నికలు జరిగాయి. కొత్తగూడెం పట్టణానికి సంబంధించిన నాయకులంతా మున్సిపల్ చైర్మన్ పదవితో సరిపెట్టుకుంటున్నారు. మళ్లీ మళ్లీ పట్టణం నుంచి కొత్త వారికి చైర్మన్ పదవికి అవకాశాలు మాత్రం వస్తున్నాయి. 1978 నుంచి ఇప్పటి వరకు పట్టణం నుంచి ఒక్కరు కూడా ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలిచిన దాఖలాలు లేవు. నియోజకవర్గంగా ఏర్పడిన నాటి నుంచి 2018 వరకు పది పర్యాయాలు జరిగిన ఎన్నికల్లో ఒక్కరూ కూడా స్థానికులు లేకపోవడం గమనార్హం. ఈ ఏడాది 2023లో కొత్తగూడెం నియోజకవర్గంలో 11వ సారి అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో కూడా పోటీ చేస్తున్న వారిలో పాల్వంచతో పాటుగా స్థానికేతరులున్నారు. 1978లో కొత్తగూడెం ఎమ్మెల్యేగా గెలిచిన చేకూరి కాశయ్య స్థానికేతరులు. అదేవిధంగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన కోనేరు సత్యనారాయణ, ఒక్కసారి గెలిచిన కూనంనేని సాంబశివరావు ఇద్దరూ ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారే. వీరితో పాటుగా వనమా వెంకటేశ్వరరావుది పాల్వంచ. సత్తుపల్లికి చెందిన జలగం వెంకట్రావ్ 2014లో ఇక్కడి నుంచి శాసనసభలో అడుగుపెట్టారు. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి పోటీలో ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థి పాల్వంచకు చెందిన వారు కాగా, సీపీఐ, కాంగ్రెస్ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు స్థానికేతరులు, జనసేన, బీజేపీ అభ్యర్థి టేకులపల్లికి చెందినవారు. ఇక ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న జలగం వెంకట్రావ్ సత్తుపల్లి ప్రాంతానికి చెందినవారు. దీంతో పాటుగా బీఎస్పీ నుంచి పోటీ చేస్తున్న యెర్రా కామేష్ కొత్తగూడెం పట్టణం నుంచి పోటీ చేస్తున్న వ్యక్తిగా ఉన్నారు.

చైర్మన్ పదవితో సరిపుచ్చుకుంటూ..

కొత్తగూడెం మున్సిపాలిటీ జిల్లాలో ఏ గ్రేడ్ మున్సిపాలిటీగా ఉంది. ఇక్కడ జనాభా లక్షపైగా ఉండగా 36 వార్డులున్నాయి. కొత్తగూడెం పట్టణం మొదట నోటిఫైడ్ ఏరియా నుంచి మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ అయ్యి ఇప్పటి వరకు నలుగురు మున్సిపల్ చైర్‌పర్సన్లు ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్లుగా పురుషులు ఎన్నికైనప్పటికీ వారు ఇప్పటి కూడా కూడా వార్డు స్థాయిలోనే పోటీలో ఉంటున్నారు. వివిధ పార్టీలలో ఇద్దరు మాత్రం జిల్లా స్థాయిలో ఉన్నారు. మున్సిపాలిటీకి మొదటి చైర్‌పర్సన్‌గా పనిచేసిన వారు రాజకీయాల నుంచి తప్పుకోగా, రెండోసారి ఎన్నికైనవారు, మూడోసారి ఎన్నికైనవారు మళ్లీ అదే పదవులను ఆశిస్తూ మున్సిపల్ పాలకవర్గ పోటీలో ఉంటున్నారు. స్థానికంగా ఉండి పట్టణం నుంచి ఎమ్మెల్యే పదవికి పోటీ చేసి గెలిచిన వారు ఎవరూ లేకపోవడం గమనార్హం. ప్రస్తుతం జరగనున్న ఎన్నికల్లో స్థానికులు, వివిధ పార్టీల వారు, స్వతంత్ర అభ్యర్థులు ఎక్కువ సంఖ్యలో బరిలో నిలిచారు. ఈ క్రమంలో స్వతంత్ర అభ్యర్థులు ప్రధాన పార్టీలకు దీటుగా ప్రచారం చేస్తూ అందరినీ ఆకర్షిస్తున్నారు. విజయం ఎవరిని వరిస్తుందో.. తెలవాలంటే డిసెంబర్ 3 సాయంత్రం వరకు ఓపిక పట్టాల్సిందే.

క్లుప్తంగా

తప్పుడు ప్రచారం మానుకోండి

జూలూరుపాడు: బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని గిరిజన సంఘం మండల కార్యదర్శి భూక్యా శంకర్ అన్నారు. ఆదివారం జూలూరుపాడులో మాట్లాడుతూ.. గంగారం తండాకు చెందిన సీపీఐ కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరినట్లు ప్రచారం చేస్తున్నారని, ఇందులో ఎలాంటి నిజం లేదన్నారు.

న్యాయం చేయాలని కోరుతూ నిరసన



ఫ్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న డ్రైవర్లు

కొత్తగూడెంఅర్బన్: పాల్వంచ కేటీపీఎస్‌లో అద్దె వాహనాలలో డ్రైవర్లుగా 15 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న వారికి న్యాయం చేయాలని కోరుతూ కొత్తగూడెంలో ఆదివారం ఫ్లకార్డులతో నిసరన వ్యక్తం చేశారు. కేటీఆర్ రోడ్డు షో సందర్భంగా ఆయన సమస్యలకు పరిష్కారం చూపుతారనే ఉద్దేశ్యంతో నిరసన వ్యక్తం చేసినట్లు వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాడిన తరువాత 2016 అక్టోబర్, నవంబర్, డిసెంబర్ వరకు కేటీపీఎస్ కర్మాగారంలో ఎవరైతే కార్మికులు విధులు నిర్వహిస్తున్నారో వాళ్లందరినీ ఆర్టిజన్లుగా గుర్తించారని, ఆ ప్రక్రియలో అద్దె వాహనాల డ్రైవర్స్‌కు అన్యాయం జరిగిందన్నారు. కేటీపీఎస్ యాజమాన్యం ఆర్టిజన్లుగా గుర్తించడానికి ఏవైతే విధివిధానాలను, అర్హతలను రూపొందించిందో ఆ అర్హతలు ఉన్నట్లు వివరించారు.

కొండచిలువ దాడిలో మేకపిల్ల మృతి

టేకులపల్లి: ప్రెగ్గళ్లపాడు పంచాయతీ తూర్పుగూడెం గ్రామానికి చెందిన బాదావత్ నాగేశ్వర్‌రావుకు చెందిన మేకపిల్ల గ్రామానికి సమీపంలో పంట పొలాల వద్ద మేత మేస్తోంది. సుమారు 20 అడుగుల పొడవు ఉన్న కొండచిలువ మేకపిల్లను చుట్టేసింది. గమనించిన యజమాని మేకపిల్లలను కాపాడేందుకు ప్రయత్నించగా అప్పటికే మృతి చెందింది.

హక్కుల సాధనకు కృషి చేయాలి



మాట్లాడుతున్న ఖాసీం

పాల్వంచ: దూదెకుల హక్కుల, పరిరక్షణ కోసం ఐక్యంగా కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ముస్లిం, నూర్‌బాషా దూదేకుల సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు ఖాసీం అన్నారు. ఆదివారం పట్టణంలోని ఒడ్డుగూడెంలోని సంఘ కార్యాలయంలో మాట్లాడారు. అత్యంత వెనకబడిన, చేతి వృత్తులు చేసుకుని జీవిస్తున్న దూదెకుల జీవనోపాధికి బీసీ రుణాలు అందించాలన్నారు. విద్యార్థులకు ఉపకార వేతనాలు, మహిళలను ప్రొత్సహించే విధంగా స్వల్ప వడ్డీ రుణాలు మంజూరు చేసి అభివృద్ధికి చేయూత నివ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంతో విలువైన వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణకై చొరువ తీసుకోవాలని కోరారు. సమావేశంలో మండల అధ్యక్షుడు కమల్, ప్రధాన కార్యదర్శి నాగూర్ వలీ, మహబూబ్, రంజాన్‌బీ, ఖాసీం, మస్తాన్ వలీ, మీరా, సైదులు, రసూల్, జానీవియా, రహీం, మౌలా, సిద్దు, మీరా సలార్‌బీ, మీరాబీ, ఫిరాబీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి

ఇల్లెందురూరల్: మండలంలోని చల్లసముద్రంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించాక గ్రామంలో కాంగ్రెస్ ఎన్నికల కార్యాలయాన్ని పార్టీ మండల అధ్యక్షుడు పులి సైదులు ప్రారంభించి మాట్లాడారు. గరీబీ హఠావో నినాదంతో పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ఇందిరాగాంధీకి దక్కుతుందని తెలిపారు. సర్పంచ్‌లు తాటి చుక్కమ్మ, తిరుపతితో పాటు కుర్ర అరుణ, ధనియాకుల బాబు, బుచ్చయ్య, నాగుల్‌మీరా, సలీం, దుర్గారావు, అంజయ్య, సాగర్, ధన్‌సింగ్, వీరన్న, నరేష్, వెంకన్న, యుగంధర్ పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ హయాంలోనే దేశ అభివృద్ధి

పాల్వంచ: ఇందిరాగాంధీ ప్రధానిగా చేపట్టిన సంస్కరణలే దేశానికి అభివృద్ధి బాటలు వేసాయని



ఇందిగాంధీ చిత్రపటం వద్ద నివాళలర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆదివారం పాత పాల్వంచలోని కొత్వాల ఇంటి వద్ద ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బద్ది కిశోర్, పిట్టల రామారావు, వెంకటరెడ్డి, వానపాకుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సందడిగా ఆర్యవైశ్య వన సమారాధన



విజేతలకు బహుమతులు అందిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

పాల్వంచ: పట్టణంలోని శ్రీనివాసగిరి గుట్ట శ్రీవారి పాదాల మండపం వద్ద ఆదివారం కార్తీక మాస ఆర్యవైశ్య వన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. పలురకాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. వనమా వెంకటేశ్వరరావు, కూనంనేని సాంబశివరావు, జలగం వెంకట్రావ్, యెర్రా కామేశ్ వేర్వేరుగా హాజరయ్యారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు చలవాది ప్రకాశ్, సంక రవి, బచ్చు శ్రీనివాస్, కొప్పరపు రాము, చారుమల్ల శ్రీనివారావు, దారా మల్లికార్జునరావు, రోజా లక్ష్మి, వంకదార ఇందిర, హరీశ్, శివ, రాజ్యలక్ష్మి, బిందు, మంజుల, దీప్తి, విమల, కల్యాణి పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం: కనకయ్య



గార్ల: వేదనాయకపురంలో కాంగ్రెస్‌లో చేరిన నాయకులతో కనకయ్య



ఇల్లెందురూరల్: పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న విజయ్‌బాబు

గార్ల: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, ఆ వెంటనే ఆరు గ్యారంటీలను అమలుచేయడం ఖాయమని ఇల్లెందు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్య స్పష్టం చేశారు. గార్ల మండలంలోని పుల్లూరు, రాజుతండా, బీఆర్ఎస్‌తండా, చిన్నబంజర, పోచారం, కోట్యానాయక్‌తండా పంచాయతీల్లో ఆదివారం ఆయన రోడ్‌షో ద్వారా ప్రచారం చేశారు. ఈసందర్భంగా కనకయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో మరికొద్ది రోజుల్లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నాయకత్వాన కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందని తెలిపారు. సంక్షేమ పాలన కోసం ప్రజలు ఈనెల 30న జరిగే ఎన్నికల్లో చేయి గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. కాగా, బీఆర్ఎస్‌తండా, వేదనాయకపురం గ్రామాల నుంచి పలు పార్టీల నాయకులు, కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరగా వారికి నకయ్య కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టీపీసీసీ కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మితోపాటు రాంరెడ్డి చరణ్‌రెడ్డి, మువ్వ విజయబాబు, శీలంశెట్టి ప్రవీణ్‌కుమార్, ఎస్.వెంకట్‌రెడ్డి, దనియాకుల రామారావు, కట్టిబోయిన శ్రీనివాసరావు, తాళ్లపల్లి కృష్ణగౌడ్, గుండా వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

బయ్యారం: బయ్యారం మండలంలోని రామచంద్రాపురానికి చెందిన ఐదుగురు వార్డు సభ్యులు ఆదివారం కోరం కనకయ్య సమక్షాన కాంగ్రెస్‌లో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సునామీలో బీఆర్ఎస్ పతనం ఖాయమని తెలిపారు. ఈకార్యక్రమంలో రామచంద్రాపురం సర్పంచ్ పోలబోయిన వెంకటేశ్వర్లు, నాయకులు అశోక్, గోవింద్, బాలు, శ్రీను, వీరన్న పాల్గొన్నారు.

ఇల్లెందులో కాంగ్రెస్‌దే విజయం

ఇల్లెందురూరల్: ప్రజల నుంచి వస్తున్న స్పందనతో ఎన్నికల్లో ఇల్లెందులో కాంగ్రెస్ విజయం ఖాయమైపోయిందని పార్టీ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జీ మువ్వా విజయ్‌బాబు అన్నారు.

మండలంలోని సుభాష్‌నగర్ గ్రామపంచాయతీ లలితాపురం గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు ఖాజాపాషా సహా 50 మంది కాంగ్రెస్‌లో చేరగా వారికి విజయ్‌బాయు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇల్లెందులో బలమైన పార్టీగా ఉన్న కాంగ్రెస్ కోరం కనకయ్య చేరికతో మరింత బలపడిందని పేర్కొన్నారు. వార్డు సభ్యుడు కోటి, కౌన్సిలర్లు నవీన్, రవి, నాయకులు జానీ, ధనుంజయ్, మేకల వెంకటేశ్వర్లు, కనకయ్య, బండ కృష్ణ, సౌందర్య, సత్యం, ఇర్ప లక్ష్మయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వనమా గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం: ఎంపీ వద్దిరాజు



పార్టీలో చేరిన వారితో ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు



బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎడవల్లి నవీన్ కుమార్

చుంచుపల్లి: కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తూ అందరి నోట్లో నాలుకలా ఉన్న కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు గెలుపు కోసం అందరం కలిసికట్టుగా పని చేద్దామని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. ఆదివారం ఎంపీ, ఎమ్మెల్యే సమక్షంలో రుద్రంపూర్ సర్పంచ్‌తో పాటు పలు పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ప్రజల మనిషిగా మన్ననలు పొందుతున్న వనమా లాంటి వ్యక్తి నియోజకవర్గ ప్రజల అదృష్టమన్నారు. నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించే ఎమ్మెల్యే అందుబాటులో ఉండడం సంతోషమన్నారు. ప్రజాదరణ ఉన్న వ్యక్తిగా వనమా వెంకటేశ్వరరావును ప్రజలు ఎన్నోసార్లు ఎన్నికల సందర్భంగా ఆదరించారని మరొకసారి తప్పకుండా ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని కోరారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేసి ఆయన గెలుపు కోసం కృషి చేయాలని చెప్పారు. ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలే తనకు దేవుళ్లని వారి అండదండలే నాకు శ్రీరామరక్షగా నిలిచాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని పేదలందరికీ అందించడమే తన ధ్యేయమన్నారు. ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు తన హయంలో పెద్ద పీట వేశానని చెప్పారు. ప్రజా సమస్యలను ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదని మరోసారి గెలిపించినట్లయితే కొత్తగూడెం నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానని భరోసా ఇచ్చారు. జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, రుద్రంపూర్ సర్పంచ్ సాగర్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

మాయమాటలకు మోసపోవద్దు...

కొత్తగూడెంఅర్బన్: ఓట్ల కోసం మాయమాటలు చెప్పేవారిని నమ్మవద్దని, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని వార్డు కౌన్సిలర్ సాహేరబేగం అన్నారు. ఆదివారం 25వ వార్డులో ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కరపత్రాలను ప్రజలకు అందజేస్తూ కొత్తగూడెం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావును గెలిపించాలని కోరారు. మహ్మద్ యూసఫ్, కిరణ్, మసూద్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక...

పాల్వంచ: మున్సిపాలిటీలోని పెద్ద బంగారుజాల గ్రామానికి చెందిన పలు కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరాయి. ఆదివారం ఎడవల్లి కృష్ణ నివాసంలో ఎడవల్లి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఎడవల్లి సుశీల, భూక్యా చంద్రశేఖర్, చాంద్‌పాషా, సూర్యకిరణ్, తాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



1987-88 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు

కొత్తగూడెంఅర్బన్: రుద్రంపూర్‌లోని సెయింట్ జోసఫ్ హైస్కూల్ 1987-88 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పూర్వ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 35 సంవత్సరాల తరువాత ఒక్కచోట చేరి చిన్ననాటి మధురానుభూతులను పంచుకున్నారు. ఒకరికొకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఇతర రాష్ట్రలు, విదేశాలతో స్థిరపడిన వారు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఉద్యోగ బాధ్యత, ఒత్తిడి, కుటుంబ సమస్యలు మరిచి ఆనందంగా గడిపారు. అందరూ సెయింట్ జోసెఫ్ పాఠశాలను, ఆనాటి ఉపాధ్యాయులను గుర్తు చేసుకున్నారు.

మంత్రి పర్యటనతో నూతనోత్సాహం



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ కవిత, ఎమ్మెల్యే హరిప్రియ

ఇల్లెందు: ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి బానోతు హరిప్రియ ఆధ్వర్యాన ఆదివారం జరిగిన రోడ్డు షోలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, మంత్రి కేటీఆర్ పాల్గొనగా భారీ జనం తరలిరావడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు భాస్కర్‌నాయక్ సహా వివిధ పార్టీలకు చెందిన లక్కినేని సుధీర్‌బాబు తదితరులు బీఆర్ఎస్‌లో చేరగా వారిని కేటీఆర్ ఆహ్వానించారు. కాగా, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్‌గౌడ్ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని కేటీఆర్ ప్రారంభించాల్సి ఉన్నా సమయం లేకపోవడంతో ఎంపీ కవిత, బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియ ప్రారంభించారు.

వెంకట్‌గౌడ్, రమ దంపతులను అభినందించారు. ఇక రోడ్డు షోకు హాజరైన కేటీఆర్‌ను పార్టీ శ్రేణులు గజమాలతో సత్కరించగా, నాయకులు బాణసంచా పేల్చారు. కాగా, ఇటీవల బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ డీవీని విమర్శించేలా స్థానిక నేతలు ప్రసంగ పాఠాన్ని కేటీఆర్‌కు అప్పగించినట్లు తెలుస్తుండగా, ఆయన వారి ఊసెత్తలేదు.

అవినీతి లేని పాలన అందిస్తా...: కూనంనేని



ప్రచారం చేస్తున్న సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు, నాయకులు

పాల్వంచ: ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే అవినీతి లేని పాలన అందిస్తానని కొత్తగూడెం సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు వెల్లడించారు. కాంగ్రెస్, సీపీఎం, టీడీపీ జనసమితి, ప్రజాపంథా బలపర్చిన కూనంనేని కొత్తగూడెంతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం విస్తృత ప్రచారం చేశారు. తొలుత పాల్వంచలోని పెద్దమ్మగుడిలో పూజలు చేయడమే కాక బాపూజీనగర్‌లోని ఎల్‌జీఎం చర్చిలో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ పోటీలో ఉన్న కొందరు నాయకులు అభివృద్ధి

తాము చేశామంటే తామే చేశామని గొప్పలు చెబుతున్నారని పేర్కొన్నారు. అయితే, ప్రజలు వారి మాటలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఎమ్మెల్యేగా తాను ఉన్నప్పుడు తెచ్చిన ప్రత్యేక గ్రాంట్ల ఆతర్వాత ఇతర పనులకు మళ్లించారని ఆరోపించారు. ఈసారి తనకు అవకాశమిస్తే అవినీతి రహిత పాలన అందించడమే కాక నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని కూనంనేని తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషాతో పాటు వివిధ పార్టీల నాయకులు నాగ సీతారాములు, కొత్వాల శ్రీనివాసరావు, జాలే జానకీరెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, ఉపేందర్ నాయక్, ముత్యాల విశ్వనాథం, కనగాల అనంత రాములు, నల్లమల్ల వేణు, వీసంశెట్టి పూర్ణచందర్ రావు, రాహుల్, రత్నాకర్, నరేశ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

50 కుటుంబాలు సీపీలో చేరిక..

లక్ష్మీదేవిపల్లి మండలంలోని లాలు తండా గ్రామంలో 50 కుటుంబాలు సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా ఆధ్వర్యాన పార్టీలో చేరారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల పక్షాన నిలబడే కమ్యూనిస్టులతో తాము నడుస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూనమనేని భరత్, చంద్రగిరి శ్రీనివాసరావు, గోవింద, క్లోలం సత్యనారాయణ, మంగ్యా, బికా, సకురో, ధర్మ, రవి, నెహ్రూ, సంగం రాము, వెంకట నరసయ్య పాల్గొన్నారు.

విస్తృతంగా శాసనసభ ఎన్నికల ప్రచారం..

సీపీఐ(ఎంఎల్) ప్రజా పంథాను గెలిపించండి..

పాల్వంచ: మతోన్మాద బీజేపీ, అవకాశవాద బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలను ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ(ఎంఎల్) ప్రజా పంథా జిల్లా నాయకుడు నిమ్మల రాంబాబు అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో పోస్టర్లు ఆవిష్కరించారు. మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో అధికారంలో ఉన్న బీజేపీ, బీఆర్ఎస్‌లు పదేళ్ల కాలంలో ప్రజాధనాన్ని లూటీ చేసి, బడా కాంట్రాక్టర్లకు, బడా పారిశ్రామిక వేత్తలకు లక్షల కోట్లు దోచి పెట్టారని విమర్శించారు. కొత్త ఉద్యోగాలు కల్పించడంలో విఫలం చెందారన్నారు. నిజాయితీ గల అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పూనెం రమేశ్, వేల్పుల రమేశ్, భాస్కర్ పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో...

పట్టణ ప్రజలు శ్రీనివాస కాలనీ వద్ద డంపింగ్ యార్డు వల్ల తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, తనను గెలిపిస్తే డంపింగ్ యార్డ్‌ను పట్టణానికి దూరంగా మారుస్తానని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేశ్ అన్నారు.

ఆదివారం స్థానిక శ్రీనివాస కాలనీ డంపింగ్ యార్డ్‌ను సందర్శించారు. మాట్లాడుతూ.. పట్టణం కాలుష్య కొరల్లో చిక్కుకుంటోందన్నారు. గంధం మల్లికార్జునరావు, సాయి కనకరాజు, రాజేందర్, చందన్ పాల్గొన్నారు.

జూలూరుపాడు: 30న జరిగే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని, దానికి వత్తాసు పలుకుతున్న బీఆర్ఎస్‌ను ఓడించాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు జాటోత్ కృష్ణ పిలుపు నిచ్చారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో ముఖ్యకార్యకర్తల సమావేశాల్లో మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కులాలు, మతాల మధ్య వైరుధ్యాలను సృష్టించి పబ్బం గడుతోందని విమర్శించారు. బానోత్ ధర్మా, వై.గోపాల్‌రావు, తాటి నరసింహారావు, లింగాల వీరభద్రం, జవహర్‌లాల్, వీరు, వెంకటేశ్వర్లు, వెంకన్న పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక...

మండలంలోని గుండ్లరేవు గ్రామానికి చెందిన పలు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి. ఆదివారం జూలూరుపాడులో జరిగిన కార్యక్రమంలో జూలూరుపాడు సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి సమక్షంలో గుండ్లరేవుకు చెందిన 50 కుటుంబాలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నాయి. దుద్దుకూరి మధుసూదన్‌రావు, ధర్మరాజుల వెంకటనారాయణ, బానోత్ జగన్, బోడా కృష్ణ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన లక్ష్మణ్ అగర్వాల్



పార్టీలోకి ఆహ్వానిస్తున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి

చుంచుపల్లి: బీజేపీకి రాజీనామా చేసిన లక్ష్మణ్ అగర్వాల్ ఆదివారం టీపీసీసీ ప్రచార కమిటీ కోచైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఇటీవల పార్టీలో తనకు సరైన ప్రాధాన్యం లభించడం లేదని అసంతృప్తితో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు.

జలగం ప్రచారం..

అభివృద్ధి కావాలంటే తనను గెలిపించాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి జలగం వెంకట్రావ్ అన్నారు. ఆదివారం మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాట్లాడుతూ.. సింహం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు.

సుజాతనగర్: ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి జలగం వెంకట్రావు విజయాన్ని కాంక్షిస్తూ సుజాతనగర్‌లో జలగం వర్గీయుల ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. లింగం పిచ్చిరెడ్డి, గూని వీరభద్రరావు, జగన్, యాకుబ్ అలీ, బొడ్డు కేశవరావు పాల్గొన్నారు.

టేకులపల్లి: తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాగానే కేంద్ర ప్రభుత్వ సహకారంతో 125 సంవత్సరాల చరిత్ర కలిగిన ఇల్లెందు రైల్వేస్టేషన్‌ని పునరుద్ధరించి సరికొత్త సౌకర్యాలతో పునఃప్రారంభిస్తామని ఇల్లెందు బీజేపీ అభ్యర్థి దారావత్ రవీంద్ర నాయక్ అన్నారు. ఆదివారం టేకులపల్లిలోని బీజేపీ ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇల్లెందు నియోజకవర్గానికి సంబంధించిన మేనిఫెస్టో విడుదల చేశారు. మాట్లాడుతూ... తడికలపూడి రైల్వే స్టేషన్‌ను కూడా అభివృద్ధి చేసి అన్ని రైళ్లు ఆగేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. బాలాజీ నాయక్, బి.రమేష్ బాబు, బోడ పూన్యా, ఇస్లావత్ రాములు పాల్గొన్నారు.

కుండ గుర్తుపై ఓటు వేయండి..

ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక ఆందోళనలు నిర్వహించి ప్రజల పక్షాన పోరాడే సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ అభ్యర్థి మోకాళ్ల కృష్ణ కుండ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని పార్టీ నియోజకవర్గ ఎన్నికల స్టీరింగ్ కమిటీ సభ్యులు దుబాకుల ప్రసాద్, టేకులపల్లి మండల ఎన్నికల కన్వీనర్ కల్తీ వెంకటేశ్వర్లు, భూక్యా హర్యా పిలుపు నిచ్చారు. ఈ మేరకు ఆదివారం టేకులపల్లి మండలం తడికలపూడి లో జరిగిన ఎన్నికల ప్రచారంలో వారు పాల్గొని మాట్లాడారు. అభివృద్ధి అంటే రోడ్లు, డ్రెయినేజీలు కాదని సామాజికంగా, ఆర్థికంగా ప్రజలందరూ అభివృద్ధి చెందినప్పుడే అది నిజమైన అభివృద్ధి అన్నారు. విప్లవ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ 22న ఇల్లెందులో జరగనున్న సభను జయప్రదం చేయాలని కోరారు.

ఇల్లెందురూరల్: బహుజనుల చేతికి రాజ్యాధికారం రావాలన్న లక్ష్యంతో ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థులు పోటీ చేస్తున్నారని ఆ పార్టీ నాయకులు కాంపాటి నరేష్, రమేష్, హరీష్, చరణ్ అన్నారు. మండలంలోని కొమరారం గ్రామంలో బీఎస్పీ అభ్యర్థి ప్రతాప్‌సింగ్‌ను గెలపించాలని కోరుతూ ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఏనుగు గుర్తుపై ఓటు వేసి బీఎస్పీని గెలిపించాలని కోరారు.